# Andhra Jyothi

## కానిస్టేబుల్ దరఖాస్తుల గడువు 21

అమరావతి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ గడువును రాష్ట్రస్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు పొడిగించింది. ఈ నెల 14తో ముగియనున్న గడువును మరో వారం పొడిగించినట్లు రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ అతుల్ సింగ్ బుధవారం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖలో 4,548 కానిస్టేబుల్ పోస్టులకు జూలై 22న రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో సివిల్, ఏఆర్, జైల్ వార్డర్ల పోస్టులకు 33 శాతం మహిళా రిజర్వేషన్‌తో దరఖాస్తులు ఆహ్వానించింది. ఆగస్టు 3 నుంచి ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్లను స్వీకరించడం ప్రారంభించిన బోర్డు సెప్టెంబరు 14 వరకు గడువిచ్చింది. అయితే నిరుద్యోగుల వినతి మేరకు దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 21వరకూ పొడిగిస్తూ పోలీసు శాఖ నిర్ణయం తీసుకుంది.